సమావేశం 12: సమావేశం 4 - ఆహారం/ పొగాకు మరియు మద్యం

పర్యావలోకనం

అంశాలు

- బిపి తగ్గింపును ప్రోత్సహించడానికి ఆరోగ్యకరమైన ఆహారం ఏమిటి
- మీకు పొగాకు ఎందుకు మంచిదికాదు
- మీకు మద్యపానం ఎందుకు మంచిదికాదు

ఉద్దేశ్యాలు

ఈ సమావేశం యొక్క చివరికి మీరు తెలుసుకుంటారు:

- మీ ప్రాంతంలో ఏది ఆరోగ్యకరమైన ఆహారమో తెలుసుకోండి మరియు మీ గ్రూపులోని సభ్యులు మరింత తరచుగా తినే ఆహార రకాలను సిఫారసు చేయగలిగేట్టుగా ఉండండి
- బిపి మెరుగుపరచడానికి ఆహారం యొక్క ఏ అంశాలను మార్చాలనే విషయాన్ని తెలుసుకోండి
- గ్రూప్ సభ్యులు వారి బిపిని తగ్గించాలని ప్రయత్నిస్తూ ఉంటే ఎందుకు పొగాకు ఉత్పాదనలను మరియు మద్యపానం చేయరాదనే విషయాన్ని తెలుసుకోండి

12.1 **సమావేశం ఆరంభం**

ప్రతి సమావేశం ఆరంభం వద్ద కర్తలు వారి రక్తపోటును కొలమానం చేయించుకుంటారు మరియు బరువును కొలుచుకుంటారు.

ఈ కొలమానాలను అన్నింటినీ మీరు **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో** సాధ్యమైతే ప్రతి అభ్యర్ధి యొక్క ఐడి నంబర్ తో నమోదుచేయాలి (సమావేశానికి హాజరవ్వడానికి అంగీకరించిన అభ్యర్ధుల యొక్క పేర్లు మరియు నంబర్ల రిజిష్టర్ మీ వద్ద ఉంటుంది)

అభ్యర్ధులు కాని కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు వారి బిపిని పరీక్షించుకోవాలని అనుకుంటే, వారిని సమావేశం అయ్యేంత వరకు దయచేసి ఎదురు చూడమని అడగండి మరియు దాని తరువాత మీరు వారి బిపిని కొలవవవచ్చు మరియు వారికి రాసి ఇవ్వవచ్చు, సమావేశం యొక్క మొదటి భాగంలో వారి బిపిని పరీక్షించవద్దు, ఎందుకంటే దీనివలన అభ్యర్ధులను పరీక్షించడంలో జాప్యం కావచ్చు.

అభ్యర్ధుల యొక్క బిపిని కొలిచిన తర్వాత వారిని మీరు ఈ క్రింది ప్రశ్నలను అడగండి:

1. గత 2 వారాలలో మీ బిపి మందును మీరు తీసుకున్నారా (లేదా మర్చిపోయారా) ? (**అవును/కాదు లేదా** ఒకవేళ మందును తీసుకోకపోతే వర్తించదు ఉంచండి)
2. గత 2 వారాలలో మీ బిపి గురించి హెచ్‌సిపిను మీరు సందర్శించారా? **(అవును/కాదు)**

వారి సమాధానాలను సంబంధిత బాక్సులలో **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో నమోదుచేయండి**

నమోదుకాబడిన కర్తలందరి బిపి కొలిచిన తరువాత (30 నిమిషాల కన్నా ఎక్కువ సమయం పట్టకూడదు), సమావేశం ఆరంభించండి

ఏవిధంగా సమావేశాలను నిర్వహించాలనే దానిని గ్రూప్ సభ్యులకు గుర్తుచేయండి, మొదటి సమావేశం సమయంలో ఏర్పరచబడిన మరియు అంగీకరించిన గ్రూప్ నియమాలను పరిశీలించండి. నిర్వహించవలసిన గోప్యత మరియు గోప్యనీయత గురించి కమ్యూనిటీలోని సభ్యులందరికీ గుర్తుచేయండి మరియు ఒకవేళ వారు సమావేశానికి హాజరయితే సమావేశంలో చర్చించబడిన వ్యక్తిగత సమస్యలు మరియు చర్చించబడిన సమాచారం సమావేశం యొక్క వెలుపల మరియు కుటుంబం యొక్క ఇతర సభ్యులు మరియు లేదా కమ్యూనిటీతో చర్చించకూడదనే దానిని ఆశించబడుతుంది.

12.2 లక్ష్యాల సమీక్ష

లక్ష్యాల సమీక్ష, సమస్యల గురించి చర్చించడం మరియు సమస్యా పరిష్కారం

గ్రూప్ సభ్యుల స్వీయ-నియంత్రణ లక్ష్యాల సహకారం మీద అభిప్రాయాన్ని అందివ్వడానికి క్రింది సమస్య పరిష్కారం ప్రక్రియను ఉపయోగించవచ్చు.

2. గత సమావేశం తరువాత నుండి సభ్యులు స్వీయ-నిర్వహణతో వారు ఎలా చేశారనే అడగడం ద్వారా మీరు ఆరంభించవచ్చు.
    - ప్రతి సభ్యుడిని వారికి అవకాశం వచ్చినప్పుడు అడగండి.
    - ఎవరైనా ఇబ్బందులను ఎదుర్కొన్నారా మరియు వారి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా సవరించారా లేదా అనేది పేర్కొనండి.

2. ఒకవేళ ఎవరైనా వారు లక్ష్యాన్ని సాధించలేకపోతే, సమస్య ఏమిట ని మరియు ఏదైనా వైవిధ్యంగా గ్రూప్ సభ్యుడు చేసి ఉంటే ఏమయి ఉండేదని మీరు అడగండి.

3. ఇదే విధమైన సమస్యను గ్రూప్ లో ఎవరన్నా కలిగి ఉన్నారా అనేదానిని తెలపడానికి గ్రూప్ ని చెయ్యెత్తి చూపించమని మీరు అడగవచ్చు.

4. సంభావ్య పరిష్కారాల గురించి మాట్లాడమని గ్రూప్ ని కోరబడుతుంది . ఈ సూచనలను వ్యాఖ్య లేదా చర్చ లేకుండా ఇవ్వవచ్చు. మీరు సూచనను అందివ్వచ్చు, కానీ గ్రూప్‌లో పాల్గొనేవరకూ మాత్రం మీరు అందివ్వకూడదు.

5. ఆందోళనను కలిగి ఉన్న గ్రూప్ సభ్యునిని సూచించిన వ్యూహాలను ఏవైనా వారు ఉపయోగించగలిగారా లేదా అని అడగవచ్చు, మరియు ఒకవేళ అలా చేయగలిగితే దేనిని ఉపయోగించారు. గ్రూప్ సభ్యుని వారి ఆచరణ ప్రణాళిక పత్రం మీద సహాయకరమైన సూచన యొక్క గమనికను వ్రాయమని ప్రోత్సహించవచ్చు. ఏ సూచనా పనిచేసేట్టుగా అనిపించకపోతే, ఈ సమయంలో సమస్యను పరిష్కరించడం కుదరదని మీరు ఒప్పుకోవలసి రావచ్చు. (ఈ ప్రక్రియ కేవలం 3-5 నిమిషాలు పట్టవచ్చు)

12. 3 **పోషకాహారం మరియు నియమిత ఆహారం**



- **మన రోజువారీ జీవితంలో పోషకాహారం మరియు మన నియమిత ఆహారం ప్రధాన భాగాలుగా ఉన్నాయి.**
- **మన ఆహారంలో మార్పులను చేయడం ద్వారా మన రక్తపోటులో అతిపెద్ద మార్పును తీసుకురావచ్చు**
- **ఈ ప్రభావాలు మిమ్మల్ని మరియు మీ కుటుంబ సభ్యులను ఎంతగానో ప్రభావితం చేస్తాయి, అందుచే మీ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడడానికి మీ కుటుంబాల**

నుండి సహకారాన్ని మరియు సహాయాన్ని మీరు కోరడం ముఖ్యం.



తృణధాన్యాలు

- ✓ సజ్జలు, రాగులు, జొన్నలు, బాజ్రా చాలా పుష్టికరమైనవి
- ✓ బ్రౌన్ రైస్/దంపుడు బియ్యం ఊకను కలిగి ఉంటాయి, ఇది పీచుపదార్థంకు మంచి మూలంగా ఉంది
- ✓ బియ్యాన్ని వండుతున్నప్పుడు, వండేనీటిలో ఉప్పును చేర్చవద్దు
- ✓ బరువును తగ్గించుకోవడానికి ఆహారం సమయంలో తినే తృణధాన్యాలను తగ్గించాల్సిన అవసరం ఉంది
- ✓ **సర్వ్ చేసే పరిమాణాలను వివరించడానికి క్రింది చార్టుల కొరకు ఆషా కప్పులను మరియు స్పూన్లను ఉపయోగించాలి**

కూరగాయలు & ఆకుపచ్చని ఆకుకూరలు మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి

- ✓ ఇవి అధిక పీచుపదార్థం మరియు సూక్ష్మపోషకాలు- కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లను అధికంగా కలిగి ఉంటాయి, ఇవి అధిక రక్తపోటు తగ్గించడంలో సహాయపడతాయి
- ✓ 4-5 సర్వ్ లో కూరగాయలు /ఆకుకూరలను రోజు తీసుకోండి
- ✓ 1 సర్వ్ పచ్చికూరగాయలు 1/2 కప్పు (100 గ్రా), 1 కప్పు (2 సర్వ్ లు) మధ్యాహ్న భోజనంలో మరియు 1 కప్పు (2 సర్వ్ లు) రాత్రి భోజనంలో తినండి
- ✓ స్థానికంగా లభ్యమయ్యే మరియు ఆ కాలంలో దొరికే కూరగాయలను ఉపయోగించాలి
- ✓ కూరగాయలను తరిగే ముందు వాటినన్నింటిని శుభ్రంగా కడగాలి
- ✓ వండటానికి చాలా తక్కువ నీటిని వాడండి
- ✓ కూరలను వండడానికి ఉపయోగించిన నీటిని పారబోయకండి, వాటిని వేరే కూరల కొరకు ఉపయోగించండి
- ✓ తాజాగా వండిన కూరలను ఉపయోగించండి
- ✓ మీ కూరలను సాధ్యమైతే మీరే పండించుకోండి!



పళ్ళు

- ✓ పళ్ళని పళ్ళలాగానే తినాలి
- ✓ రోజుకి కనీసం ఒక పండునైనా తినండి
- ✓ స్థానికంగా లభ్యమయ్యే పండును తినండి
- ✓ ఆ కాలంలో దొరికే పండును తినండి
- ✓ ఖరీదైన పళ్ళు అధిక పోషకవిలువలు కలిగి ఉండవలసిన అవసరం లేదు
- ✓ ఆపిల్ కన్నా ఉసిరికాయలు ఎక్కువ పోషక విలువలను కలిగి ఉన్నాయి!
- ✓ వాడటానికి ముందు పళ్ళను కడగండి
- ✓ పళ్ళ రసాలకు చక్కెరను జతచేయకండి

- ✓ తక్కువ కొవ్వు గల పాలు మరియు ఛీజ్ ఎంచుకోండి
- ✓ ఉపయోగించే ముందు తాజా పాలను మరిగించండి
- ✓ కనీసం 2 సార్లు (200 మి.లీ. రోజుకు)
- ✓ పాల ఉత్పాదనలు కాల్షియంను అందచేస్తాయి, ఇవి ఉప్పును-తట్టుకోలేని వ్యక్తులలో రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి
- ✓ > 50 సంవత్సరాల మహిళలకు కాల్షియం మొత్తాన్ని పెంచండి (మీ ఎముకలను బలంగా ఉంచడానికి అవసరం)

- ✓ పలుచటి మాంసంలో చర్మంలేకుండా చేప, మరియు కోడితో సహా ఉంటాయి, ఇవి రోజుకి 2 సర్వ్ లు తినాలి (ఒక సర్వ్ అరచేయి అంత పరిమాణంలో ఉంటుందని ఆషా చూపించాలి)
- ✓ ఎముకలను తినగలిగిన చిన్న చేపలను ఎంచుకోండి
- ✓ వేపుళ్లు చేసుకోకండి, కూరను తినండి
- ✓ మీ డాక్టరుతో మాట్లాడిన తరువాత మొత్తం గుడ్డును తినండి (మీ కొవ్వులను పరీక్షించుకోండి)
- ✓ గుడ్డులో తెల్లసొనను తినవచ్చు (2 – 3 గుడ్డు తెల్లసొనలు/వారానికి)
- ✓ ప్రోటీన్ కొరకు పప్పులు మరియు చిక్కుళ్ళ మొత్తాలను శాకాహారులు పెంచవచ్చు

పప్పులు

- ✓ వీలైనంతవరకు పొట్టుతీయని పప్పులను వాడండి
- ✓ సూక్ష్మ-పోషకాలను మరియు పీచుపదార్థంను పప్పులు అధికంగా కలిగి ఉంటాయి, ఇవి అధిక రక్తపోటును తగ్గించడానికి సహాయపడతాయి
- ✓ పప్పులను ఉడికించిన నీరును ఉంచుకోండి-దీనిని ఇతర కూరలలో ఉపయోగించండి
- ✓ మొలకెత్తిన గింజలు అధిక పోషకవంతమైనవి మరియు మరింత తేలికగా జీర్ణమవుతాయి
- ✓ రోజులో కనీసం 2 సర్వ్ లు పప్పులను శాకాహారులు తినవలసి ఉంటుంది

- ☒ ఉప్పు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు రక్తపోటు పెరుగుదలను కలుగచేస్తాయి
- ☒ మీ ఆహారంలో ఉప్పును తగ్గించండి
- ☒ వండుతున్న అన్నానికి ఉప్పును జతచేయకండి
- ☒ మసాలా దినుసులు, మూలికలను ఆహారం మంచి రుచిని పెంచడానికి ఉపయోగించండి, వీటిలో నిమ్మకాయ, కొత్తిమీర, చింతపండు మరియు వెనిగర్ వంటివి రుచిని పెంచుతాయి
- ☒ చేతితో వేయడం కన్నా స్పూనులను ఉపయోగించండి
- ☒ స్పూనులో ఎత్తుగా ఉన్నది కాకుండా సమాంతరంగా ఉండే దానిని ఉపయోగించండి
- ☒ ఊరగాయలు, ఉప్పు చేపలు, వేయించిన చిరుతిళ్ళు, చిప్స్, అప్పడాల వంటి ఉప్పుతో కూడిన ఆహారాలను తగ్గించండి

- ☒ మీ ఆహారంలో చక్కెరను అధికంగా తీసుకోవడం వలన అది ఆరోగ్యం మీద దుష్ప్రభావాన్ని చూపుతుంది
- ☒ ఇది బరువును పెంచుతుంది, దానివల్ల రక్తపోటు పెరుగుతుంది
- ☒ మీ వేడి పానీయాలైన-టీ/కాఫీలో మీరు జతచేసే చక్కెరను తగ్గించండి
- ☒ ఇండియాలో చేసే స్వీట్లు, కేక్స్, పేస్ట్రీల వంటి చక్కెరతో కూడిన ఆహారాల వాడకంను తగ్గించండి
- ☒ బెల్లం, తేనెను కూడా స్వల్పంగా వాడాలి
- ☒ నీటిని త్రాగండి మరియు కార్బనేట్ అయిన మరియు జ్యూస్ పానీయాలను నిరోధించండి

☒ కొవ్వులు/నూనెతో కూడిన ఆహారాలను అధికంగా తీసుకోవడం వలన శరీర బరువు పెరుగుతుంది

☒ ఇది అధిక రక్తపోటును కలిగిస్తుంది

☒ కట్లెట్లు, వడలు, బజ్జీ, బోండా, సమోసాలు, పరోటా, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, వేయించిన చికెన్/వేయించిన చేప, గోబీ ఫ్రై, అరటి ఫ్రై వంటి వీధిలో దొరికే వేపుళ్ళను నిరోధించండి

☒ వంటచేయడానికి ఎంచుకోదగిన పద్ధతులు- ఆవిరి గ్రిల్ లేదా ఉడకబెట్టడం

☒ ప్రతి వ్యక్తికి 1 టేబుల్ స్పూన్ నూనెను (15గ్రా.) ఒకరోజుకు ఉపయోగించండి

☒ వంటలో 2 రకాల నూనెలను ఉపయోగించండి

☒ కూరగాయల నూనెలు, మొక్కజొన్న, సాఫ్లవర్, పొద్దుతిరుగుడు మరియు సోయాబీన్ నూనెలు, నువ్వుల నూనె (జింజ్లీ), వేరుశెనగ నూనె, బియ్యం ఊక నూనె వంటివి స్వల్ప మొత్తాలలో వాడుకుంటే పర్వాలేదు

✓ ఇంటి వద్ద వంట చేయడం - బయట దొరికే ఆహారాన్ని తక్కువగా తినడం

✓ తాజా పదార్థాలను కొనండి మరియు వెంటనే వాటిని వండండి

✓ ఎండిపోయిన మరియు ఉప్పుతో నిల్వచేయబడిన ఆహారాన్ని ఉపయోగించవద్దు

✓ ఉడకబెట్టడం, గ్రిల్ లేదా ఆవిరి మీద వండిన ఆహారం తినండి, వేపుళ్ళను నిరోధించండి

✓ నెయ్యి మరియు ఘనకొవ్వులను తగ్గించండి

• మీకు సిఫారసు చేయబడిన ఆహార ఎంపికలు మరియు మీరు తినడానికి ప్రయత్నించవలసిన పరిమాణానికి మార్గదర్శకం చేయడంలో మీకు సహాయపడే మీరు ఇంటికి తీసుకువెళ్ళే పత్రాలలో ఇది ఒకటిగా ఉంది

- ఆహారం యొక్క ప్రతి రకాన్ని సరైన మొత్తంలో మీరు తీసుకుంటున్నారనేది నిర్ధారించడానికి ప్లేట్ పద్ధతి కూడా ఒక సులభమైన మార్గంగా ఉంది
- ఆరోగ్యకరమైన ఆహారం కొరకు తృణధాన్య పరిమాణాలు (అన్నం/రొటీలు/మిల్లెట్స్) తగ్గించవలసిన అవసరం ఉంది
- నూతన ప్లేట్ నమూనాలో, ప్లేటు సగభాగంలో కూరగాయలు ఉంటాయి.
- పప్పులు లేదా చేప లేదా కోడి తగినంతగా ఉండాలి

- ✓ స్థానికంగా దొరికే తాజా మరియు చవక కూరగాయలు లేదా పళ్ళు ఉత్తమమైనవి
- ✓ మీ రక్తపోటును తగ్గించడంలో సహాయపడడానికి గల సులభతరమైన విధానాలలో ఆరోగ్యవంతమైన తాజా స్థానికంగా దొరికే ఆహారాలను ఆవిరి, గ్రిల్ లేదా ఉడకబెట్టడం ద్వారా వండటమనేది ఒకటిగా ఉంది
- ✓ అధిక ముడిధాన్యాలను మరియు ప్రోసెస్ చేయబడని మిల్లెట్స్, మరింత ఆకుపచ్చని ఆకుకూరలను, పళ్ళను ప్రతిరోజు తినండి
- ✓ పామ్ ఆయిల్ వాడకాన్ని ఆపడానికి ప్రయత్నించండి లేదా వేర్వేరు కూరగాయల ఆధారిత (వేరుశెనగ నూనె) నూనెను ప్రతి రెండవ రోజు వాడండి

- ☒ పేలవమైన ఆరోగ్యానికి మీ ప్రమాదం పెంచడానికి పొగాకు మరియు మద్యం ప్రధానమని తెలపబడింది
- ☒ పొగ త్రాగడం లేదా పొగాకును ఏదైనా రూపంలో వాడటం వలన అది మీకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదాన్ని పెంచడమే కాకుండా అనేక ఇతర ఆరోగ్య ప్రమాదాలను కలిగించవచ్చు
- ☒ పొగాకు ఉత్పాదనలు 4000లకు పైగా హానికరమైన రసాయనాలను మరియు విషపదార్థాలను కలిగి ఉంటాయి
- ☒ సిగరెట్లలో విషపూరిత రసాయనాలలో
  - క్యాన్సర్ కలిగించే కారకాలు,
  - విషాలు
  - వ్యసన లక్షణాలు



మీ ఆరోగ్యం మీద పొగాకు యొక్క ప్రమాదాలు

- ధమనుల వ్యాధి (రక్తప్రసరణ తగ్గడం మరియు బిపి పెరగడం)
- గుండెపోటు, పక్షవాతం, గుడ్డితనం, ఉబ్బసం ఇతర ఊపిరితీసుకోవడంలో సమస్యలు
- ఊపిరితిత్తులు, నోరు, గొంతు, పొట్ట, క్లోమము మరియు మూత్రపిండాలతో సహా శరీరం యొక్క అనేక భాగాలలో క్యాన్సర్లు

☒ **మద్యంలో అన్ని రకాల మద్యం ఉంటుంది, ఇందులో**

- **విదేశీ మద్యం**
- **బీర్**
- **వైన్**
- **తాడీ**
- **పెగ్స్**
- **సారాయి**



- **మద్యం మీ**

– గుండె వ్యాధి మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచవచ్చు

– కాలేయం దెబ్బతినడం

– రోడ్డు ప్రమాదాలు మరియు గాయాలకు దారితీయవచ్చు

– హింసకు దారితీయవచ్చు

– లైంగికపరంగా సంక్రమించే వ్యాధులకు దారితీయవచ్చు

12.4 చర్చ మరియు లక్ష్యం ఏర్పాటు

ఈనాటి సమావేశం గురించి అభ్యర్థులకు ఏవైనా ప్రశ్నలు ఉన్నాయా అని అడగండి మరియు ఇతర గ్రూప్ సభ్యులు సమాధానాలను అందివ్వడానికి మరియు చర్చించడానికి ఆహ్వానించండి.

1. వారం యొక్క సమస్యను చర్చించడానికి అభ్యాసపరమైన విధానాలు (ఇంటికి తీసుకువెళ్ళే పత్రాలను చూడండి). అభ్యాసపరమైన విధానాలలో:
    a. మహిళల కొరకు కొన్ని కూరగాయలను ఆదాచేయడం.
    b. ఉప్పును తగ్గించే మరియు కూరగాయలను ఎక్కువగా ఉంచే కొన్ని ఆహార తయారీలు.
    c. తేలికగా పెరిగే, తేలికగా లభ్యమయ్యే మరియు మరింత పోషకాహార మొక్కలను గుర్తించడం.
    d. సర్వ్ చేసే మొత్తాలు మరియు హ్యాండ్ అవుట్ లో సూచించిన విధంగా వడ్డించే మొత్తాల మీద చర్చ. సర్వే సమయంలో వాస్తవంగా వడ్డించే పరిమాణాలను చూపించడానికి కొలమానం చేసే కప్పు మరియు స్పూన్లను పరిశోధనా జట్టు అందుబాటులో ఉంచవచ్చు.

చర్చను జరపడానికి అంశాల కోసం సూచనలు

1. మీ ఆహారాన్ని మెరుగుపరుచుకోవడానికి మీకున్న వ్యూహాల గురించిన ఆలోచనలు ఏమిటి?
2. పొగాకు గురించి ఏమి ఉంది? దానిని వదిలేసిన వారి గురించి మీకు తెలుసా? వారు దానిని ఏవిధంగా చేశారు? అది మీకు పనిచేయవచ్చు (పొగాకును ఉపయోగిస్తూ ఉంటే)?
3. గతంలో మీరు ఏమి ప్రయత్నించారు?
4. అది ఎందుకు పనిచేసింది/చేయలేదని మీరు అనుకుంటున్నారు?
5. మీ ఆహారాన్ని మెరుగుపరచుకోవడానికి మరియు మీరు ఏమి కావాలని అనుకుంటున్నారో అది అవ్వడానికి మీరు ఏమి చర్యలను తీసుకోగలరు?
6. మీరు ఆరంభించడానికి మీకు ఏమి కావాలి?
7. మీ కోసం మీరు చర్యలను బాగా చేసుకోవడానికి ఏదైనా ఒక అంశం ఉందా?
8. ఈ మార్పును నిలిపిఉంచడానికి ఎవరు లేదా ఏ విధమైన సహకారాన్ని మీకు అందించగలరు?

తరువాతి సమావేశానికి ఇప్పుడు కొన్ని లక్ష్యాలను ఏర్పాటు చేద్దాము.

ఆచరణ ప్రణాళికను అభ్యర్థులు వ్రాసేట్టు చూడండి

రిసోర్సెస్ మాన్యువల్ యొక్క పేజీ 17లో సమావేశంలోని ప్రతివ్యక్తి యొక్క లక్ష్యాన్ని వ్రాయడాన్ని గుర్తుపెట్టుకోండి

సమావేశం 13: సమావేశం 5 - మీ అధిక రక్తపోటు స్వీయ-నిర్వహణలో సహాయపడడానికి అభ్యాసపూర్వకమైన విధానాలు

పర్యావలోకనం

అంశాలు

- స్వీయ-నియంత్రణ యొక్క నియమాలు
- అధిక రక్తపోటును ఎలా నియంత్రించాలి
- ప్రణాళిక మరియు లక్ష్య ఏర్పాటు
- లక్ష్యాలను సాధించడంలో సహాయపడడానికి అభ్యాసపూర్వక సూచనలు

ఉద్దేశ్యాలు

ఈ సమావేశం యొక్క చివరికి మీరు తెలుసుకుంటారు:

- స్వీయ-నియంత్రణ యొక్క నియమాలను అర్థం చేసుకోవడం
- స్వీయ నియంత్రణ ను "ఏవిధంగా" అర్థం చేసుకోవడానికి అభ్యర్థులకు సహాయపడడం
- లక్ష్యాలను సాధించడంలో గల అడ్డంకులను అధిగమించడానికి అభ్యాసపూర్వక సూచనలను మరియు వ్యూహాలను పంచుకోవడానికి గ్రూప్ చర్చలను ప్రోత్సహించడం

13.1 **సమావేశం ఆరంభం**

ప్రతి సమావేశం ఆరంభం వద్ద కర్తలు వారి రక్తపోటును కొలమానం చేయించుకుంటారు మరియు బరువును కొలుచుకుంటారు.

ఈ కొలమానాలను అన్నింటినీ మీరు **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో** సాధ్యమైతే ప్రతి అభ్యర్థి యొక్క ఐడి నంబర్ తో నమోదుచేయాలి (సమావేశానికి హాజరవ్వడానికి అంగీకరించిన అభ్యర్థుల యొక్క పేర్లు మరియు నంబర్ల రిజిష్టర్ మీ వద్ద ఉంటుంది)

అభ్యర్థులు కాని కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు వారి బిపిని పరీక్షించుకోవాలని అనుకుంటే, వారిని సమావేశం అయ్యేంత వరకు దయచేసి ఎదురు చూడమని అడగండి మరియు దాని తరువాత మీరు వారి బిపిని కొలవవచ్చు మరియు వారికి రాసి ఇవ్వవచ్చు, సమావేశం యొక్క మొదటి భాగంలో వారి బిపిని పరీక్షించవద్దు, ఎందుకంటే దీనివలన అభ్యర్థులను పరీక్షించడంలో జాప్యం కావచ్చు.

అభ్యర్థుల యొక్క బిపిని కొలిచిన తర్వాత వారిని మీరు ఈ క్రింది ప్రశ్నలను అడగండి:

1. గత 2 వారాలలో మీ బిపి మందును మీరు తీసుకున్నారా (లేదా మర్చిపోయారా) ? **(అవును/కాదు లేదా** ఒకవేళ మందును తీసుకోకపోతే వర్తించదు ఉంచండి)
2. గత 2 వారాలలో మీ బిపి గురించి హెచ్‌సిపిను మీరు సందర్శించారా? **(అవును/కాదు)**

వారి సమాధానాలను సంబంధిత బాక్సులలో **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో నమోదుచేయండి**

నమోదుకాబడిన కర్తలందరి బిపి కొలిచిన తరువాత (30 నిమిషాల కన్నా ఎక్కువ సమయం పట్టకూడదు), సమావేశం ఆరంభించండి

ఏవిధంగా సమావేశాలను నిర్వహించాలనే దానిని గ్రూప్ సభ్యులకు గుర్తుచేయండి, మొదటి సమావేశం సమయంలో ఏర్పరచబడిన మరియు అంగీకరించిన గ్రూప్ నియమాలను పరిశీలించండి. నిర్వహించవలసిన గోప్యత మరియు గోప్యనీయత గురించి కమ్యూనిటీలోని సభ్యులందరికీ గుర్తుచేయండి మరియు ఒకవేళ వారు సమావేశానికి హాజరయితే సమావేశంలో చర్చించబడిన వ్యక్తిగత సమస్యలు మరియు చర్చించబడిన సమాచారం సమావేశం యొక్క వెలుపల మరియు కుటుంబం యొక్క ఇతర సభ్యులు మరియు లేదా కమ్యూనిటీతో చర్చించకూడదనే దానిని ఆశించబడుతుంది.

13.2 **లక్ష్యాల సమీక్ష**

లక్ష్యాల సమీక్ష, సమస్యల గురించి చర్చించడం మరియు సమస్యా పరిష్కారం

గ్రూప్ సభ్యుల స్వీయ-నియంత్రణ లక్ష్యాల సహకారం మీద అభిప్రాయాన్ని అందివ్వడానికి క్రింది సమస్య పరిష్కారం ప్రక్రియను ఉపయోగించవచ్చు.

1. గత సమావేశం తరువాత నుండి సభ్యులు స్వీయ-నిర్వహణతో వారు ఎలా చేశారనే అడగడం ద్వారా మీరు ఆరంభించవచ్చు.
    - ప్రతి సభ్యుడిని వారికి అవకాశం వచ్చినప్పుడు అడగండి.
    - ఎవరైనా ఇబ్బందులను ఎదుర్కొన్నారా మరియు వారి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా సవరించారా లేదా అనేది పేర్కొనండి.
2. ఒకవేళ ఎవరైనా వారు లక్ష్యాన్ని సాధించలేకపోతే, సమస్య ఏమిట ని మరియు ఏదైనా వైవిధ్యంగా గ్రూప్ సభ్యుడు చేసి ఉంటే ఏమయి ఉండేదని మీరు అడగండి.
3. ఇదే విధమైన సమస్యను గ్రూప్ లో ఎవరన్నా కలిగి ఉన్నారా అనేదానిని తెలపడానికి గ్రూప్ ని చెయ్యెత్తి చూపించమని మీరు అడగవచ్చు.
4. సంభావ్య పరిష్కారాల గురించి మాట్లాడమని గ్రూప్ ని కోరబడుతుంది . ఈ సూచనలను వ్యాఖ్య లేదా చర్చ లేకుండా ఇవ్వవచ్చు. మీరు సూచనను అందివ్వచ్చు, కానీ గ్రూప్‌లో పాల్గొనేవరకూ మాత్రం మీరు అందివ్వకూడదు.
5. ఆందోళనను కలిగి ఉన్న గ్రూప్ సభ్యునిని సూచించిన వ్యూహాలను ఏవైనా వారు ఉపయోగించగలిగారా లేదా అని అడగవచ్చు, మరియు ఒకవేళ అలా చేయగలిగితే దేనిని ఉపయోగించారు. గ్రూప్ సభ్యుని వారి ఆచరణ ప్రణాళిక పత్రం మీద సహాయకరమైన సూచన యొక్క గమనికను వ్రాయమని ప్రోత్సహించవచ్చు. ఏ సూచనా పనిచేసేట్టుగా అనిపించకపోతే, ఈ సమయంలో సమస్యను పరిష్కరించడం కుదరదని మీరు ఒప్పుకోవలసి రావచ్చు. (ఈ ప్రక్రియ కేవలం 3-5 నిమిషాలు పట్టవచ్చు)

13.3 **స్వీయ- నియంత్రణకు నియమాలు**

ప్రతి రెండు వారాలకు మనం సమావేశమవుతున్నందున మన ఆరోగ్యం మరియు రక్తపోటును మెరుగుపరుచుకోవడానికి మనం ఏమి చేయాలనేది మనకు తెలుసు, కానీ మనం చేయాలనేది మనకి తెలిసినప్పటికీ కొన్ని సార్లు ఎలా చేయాలో మనకు తెలీదు.

మన రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి మనం చేయవలసిన రోజువారీ చర్యల గురించి ఈనాటి సమావేశం ఉంది.



- మన రక్తపోటును నియంత్రించడానికి మనం ఏమి చేయవలసి ఉంటుందనే విషయమై మనం గత కొన్ని నెలలు చర్చించాం,
- మనకి తెలిసిన సమాచారాన్ని మనం అందరం కలిసి ఏవిధంగా ఆచరణలో పెట్టగలమనే దాని గురించి ఈరోజు మనం మాట్లాడుకుందాం,
- ఏమి చేయాలనే దాని గురించి తెలిసి ఉండడం వల్ల ప్రయోజనం ఉండకపోవచ్చు, మనం చేయవలసిన దానిని ఏవిధంగా చేయాలనే దానికి మనం ఒకరికొకరు సహాయం చేసుకోవాలను కుంటున్నాం

- మన స్థితి గురించి మరియు ఏమి చేయాలో మీకు తెలుసు
- మన లక్ష్య ఏర్పాటు మరియు ఆచరణాత్మక ప్రణాళికల గురించి ఈ సమావేశంలో మనం సమీక్షిస్తాము
- ఆరోగ్యాన్ని పరిరక్షించే మరియు ప్రోత్సహించే చర్యలను సమీక్షిస్తాము మరియు తరువాత
- లక్ష్యాల వైపు ప్రగతిని పరిశీలించడానికి అందివ్వబడిన సాధనాలను మరియు ఇతర సలహాలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుంటాం.
- ఈ సమావేశంలో చివరగా మనం కొన్ని అంశాల గురించి చర్చిస్తాం, అవి మన స్వీయ-నియంత్రణ లక్ష్యాలను సాధించడంలో సహాయపడే లేదా నిరోధించే కొన్ని విషయాల గురించి చర్చిస్తాము.



- <u>ని</u>ర్దిష్టమైనవి – మీ లక్ష్యం మరీ సాధారణంగా ఉంటే మీరు దానిని సాధించారని మీకు ఎలా తెలుస్తుంది?
- <u>కొ</u>లవదగినది – మీ విజయాన్ని గుర్తించడానికి మీరు విజయాన్ని కొలమానం చేయగలిగి ఉండాలి
- <u>ఆ</u>చరణ – మీరు ఏదైనా చేయడమనేది మీ లక్ష్యంలో చేరి ఉండాలి, మీ ప్రస్తుత ప్రవర్తన మార్చడానికి చర్యను తీసుకోవాలి
- <u>వా</u>స్తవమైనది –అవాస్తవమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేయటమనేది విద్రోహం వంటిది, విజయం వలే ఏదీ సఫలం కాదు!!!
- <u>స</u>మయ పరిమితమైనది - మీ విజయ స్థాయిని మరియు మీ లక్ష్యాల యొక్క తక్షణ నిరంతర నవీకరణకు అతిపెద్ద లక్ష్యాన్ని చిన్న **<u>సమయ పరిమిత</u>** చర్యలుగా విభజించండి.

- ✓ పెరిగిన వ్యాయామం,
- ✓ తాజా పళ్ళు మరియు కూరగాయలను తినడం,
- ✓ ఉప్పు మరియు చక్కెర తగ్గించడం,
- ✓ మద్యపానం మరియు పొగాకు తగ్గించడం,
- ✓ విశ్రాంతి మరియు ధ్యానం
- ✓ క్రమబద్ధంగా మెడికల్ చెకప్ మరియు బిపి పరిశీలన

వీటన్నింటినీ మనం చేయడానికి ప్రణాళిక చేసుకోవాలి మరియు ఇవి మన లక్ష్య ఏర్పాటు ప్రణాళికల లక్ష్యాలుగా ఉండవచ్చు



- మన ప్రతి సమావేశం వద్ద మనం స్మార్ట్ లక్ష్యాలను ఏర్పరచుకుంటున్నాం, లక్ష్యాలను ఏర్పరచుకోవడం మరియు ఆచరణ ప్రణాళిక చేయడంతో మీరు ఎలా చేస్తున్నారని మీరు భావిస్తున్నారనేది తెలుసుకుంటున్నాం
- **లక్ష్యాల ఏర్పాటు మరియు ఆచరణ ప్రణాళికలతో ఉండే అభ్యర్థుల కష్టాలు లేదా సమస్యల గురించి ఈ సమయంలో చర్చించండి**
- **వీటిని–ఆచరణ ప్రణాళికగా సూచించండి**

అధిక ఆరోగ్యవంతమైన ఆకుపచ్చని ఆకుకూరలు మరియు తాజా పళ్ళను చాలా ఎక్కువగా తినడం గురించి మనం చాలా సార్లు మాట్లాడుకున్నాము

- **ఈ పనిని సాధించడానికి మీరు ఏవిధంగా చేయగలిగారు?**
- **మీ ఆహారంలో ఉప్పు మరియు చక్కెర యొక్క మొత్తాన్ని మీరు ఏవిధంగా తగ్గించగలిగారు?**
- **రోజులో మీరు మరింత శారీరక శ్రమను చేయగలుగుతున్నారా? మీరు దానిని చేశారా? మీరు అలా చేయలేకపోతూ ఉంటే మిమ్మల్ని ఏమి నిరోధిస్తుంది?మీ లక్ష్యాలను సాధించడంలో సహాయపడడానికి ఇతర అంశాలు లేదా విధానాలు మీరు అనుసరించవలసి ఉందా?? (మీ బైకు యొక్క పంక్చర్ అయిన టైరును బాగుచేయడం వలే)**
- **మందుల గురించి ఏమిటి? మీ దగ్గర మందులు అయిపోకుండా మీరు చూసుకుంటూ ఉన్నారా ?**

- రక్తపోటును సరిగ్గా నియంత్రించలేని చాలా మంది వ్యక్తులు ప్రతిరోజూ మందులను తీసుకోవలసి ఉంటుంది
- మీ రక్తపోటును నియంత్రించాలని మీరు అనుకుంటే మీ డాక్టరు సూచించిన విధంగా మీరు మందులను తీసుకోవాలి.
- మీరు ముందే ప్రణాళిక చేసుకోవడం వల్ల మందులు అయిపోకుండా జాగ్రత్త పడవచ్చు.
- మందులను మర్చిపోవడం లేదా ఆపివేయడం వలన మీ ఆరోగ్యం గురించి ప్రమాదకరమైన పరిణామాలను మీరు ఎదుర్కోవలసి వస్తుంది

- సరైన సమయంలో మందును తీసుకోవడాన్ని మనం అందరం మర్చిపోవచ్చు కానీ డాక్టరు సూచించిన సమయంలో వ్యక్తులు వారి రక్తపోటుకు మందును తీసుకోవడం చాలా ముఖ్యం, మనం గుర్తుపెట్టుకోవడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఇవ్వబడ్డాయి.
- అలారం క్లాక్ పెట్టుకోండి
- మీ టూత్ బ్రష్ తో మీ మందులను పెట్టుకోండి, ప్రతి ఉదయం మీరు బ్రష్ చేసుకున్న తరువాత మీరు మందులను తీసుకోవాలనేది మీకు గుర్తుకువస్తుంది
- మీ మంచం ప్రక్కన మీ మందులను ఉంచుకోండి
- మీ స్మార్ట్ ఫోన్లో మందులను జ్ఞాపకం చేసే యాప్ పెట్టుకోండి
- మీ ఫోన్ అలారం సెట్ చేసుకోండి
- ఈమెయిల్ రిమైండర్ సిస్టమ్ పెట్టుకోండి
- మందుల బాక్సును పొందండి మరియు ప్రతివారంలో మీ రోజువారీ మోతాదులను నింపండి
- ఇంకెవరన్నా వేరే ఇతర ఆలోచనలను కలిగి ఉన్నారా?

వారికి సాధ్యమయ్యే ఏవైనా ఇతర ఆలోచనలను ఎవరైనా కలిగి ఉన్నారా? గ్రూపుని అడగండి

- మీ వారపు పరిశీలనా చార్టును మీరు ఉపయోగిస్తున్నారా?
- మీ అధిక రక్తపోటును నియంత్రించడానికి రోజువారీ మీరు చేయాల్సిన అతిముఖ్యమైన పనులను గుర్తుచేయడానికి ఇది సహాయపడిందా?
- ఆ రోజుకి మీరు చేయాల్సిన పనిని చేసేస్తే బాక్సులో టిక్ చేయండి

- ఆరోగ్య సంరక్షణను అందించేవారిని చూడడానికి కూడా ఒక రిమైండర్ ఉంటుంది

- మీ మంచం లేదా వంటింటి గోడ మీద లేదా మీ డస్క్ పైన లేదా కప్ బోర్డు తలుపు మీద మీ పత్రాన్ని తగిలించండి, అందువల్ల ఇది కనిపించే విధంగా ఉంటుంది మరియు మీరు ప్రతిరోజు దీనిని చూడగలుగుతారు
- ప్రతిరోజు మరియు వారంలో ప్రతిరోజు మీరు ఎక్కువ బాక్సులను టిక్ చేస్తూ ఉంటే మీరు బాగా చేస్తున్నారని మీకు తెలుస్తుంది.

- స్వీయ నియంత్రణను సులభతరం చేయడానికి మరియు అడ్డంకుల గురించిన సమాచారం ఇందులో ఉంటుంది.
- కొన్ని మీరు ఒంటరిగా ఉన్నట్టు మీరు భావిస్తారు.
- **సహాయం కొరకు ఈ గ్రూప్ ని ఉపయోగించుకోండి. మీరందరూ ఒకేరకమైన స్థితిలో ఉన్నారు, నియంత్రించడానికి ఒకరికి ఒకరు సహాయపడండి**
- **కుటుంబం నుండి సహకారం మరియు బాధ్యత**
- **పురోగతిని తెలుసుకోవడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణల వద్దకు క్రమబద్ధ సందర్శన**
- **విశ్రాంతి మరియు ఒత్తిడి తగ్గింపు**
- **మీ తుది లక్ష్యం మీద ఏకాగ్రతను ఉంచండి**

స్వీటు తినమని లేదా ఆ పానీయం తాగమని స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు మిమ్మల్ని బలవంతపెట్టడానికి ప్రయత్నించవచ్చు, "ఎవ్వరూ బాధపడరు",

- వాటిని వద్దని గట్టిగా చెప్పండి

నా పరిస్థితిని నియంత్రించుకోవడానికి మీ సహాయం నాకు అవసరం మరియు మీరు ఈ రకమైన ప్రలోభాలతో సహాయంచేయడం లేదు, దయచేసి నేను ఆరోగ్యవంతంగా ఉండడానికి, నా పిల్లలను , మనవళ్ళను చూసుకోవడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మరియు దీర్ఘకాలం ఆనందంగా జీవించడానికి నాకు సహాయపడండి.

13.4 చర్చ మరియు లక్ష్యం ఏర్పాటు

అభ్యర్థులకు ఈనాటి సమావేశం గురించి ఏవైనా ప్రశ్నలు ఉన్నాయా అని అభ్యర్థులను అడగండి మరియు ఇతర గ్రూప్ సభ్యులను సమాధానాలను ఇవ్వడానికి మరియు చర్చించడానికి ఆహ్వానించండి

మందు కోసం ఉపయోగకరమైన చిట్కాలు:

- అన్ని సమయాలలో మీతో పాటు మందులను ఉంచుకోవడాన్ని గుర్తుంచుకోండి, ముఖ్యంగా మీరు ప్రయాణం చేస్తున్నప్పుడు సమయానికి తీసుకోవడం కోసం మీ మందును మీతోపాటు తీసుకువెళ్ళండి

- మీ డాక్టరు వద్దకు వెళ్ళేటప్పుడు కూడా మీతో మందులన్నింటినీ తీసుకువెళ్ళండి, తద్వారా మీ మందులను మీరు సమీక్షించి మరియు నిర్దేశించవచ్చు మరియు ఏవైనా దుష్ప్రభావాలు ఉంటే వాటి గురించి స్పష్టతను పొందవచ్చు.

ఉప్పును తగ్గించడానికి సహాయపడే చిట్కాలు:

- ఉప్పుకు బదులుగా ఇతర మసాలాదినుసులు మరియు మూలికలను రుచిని పెంచడానికి ఉపయోగించండి
- స్టవ్ పక్కన కొలిచే స్పూన్ తో స్టవ్ పక్కన చిన్న కప్పులో ఉప్పును ఉంచుకోండి, తద్వారా మీరు చేతితో కాకుండా స్పూనును ఉపయోగించి ఉప్పును వేస్తారు
- మీ ఆహారంలో నిదానంగా ఉప్పును తగ్గించండి, అందుచే మీ రసాంకురములకు కూడా నిదానంగా కొత్త రుచులు అలవాటు పడతాయి

పొగాకును మానివేయడానికి సహాయపడే చిట్కాలు:

c. మొదటివారంలో పొగాకు మొత్తంను లేదా సంఖ్యను సగానికి తగ్గించండి, తరువాత నిదానంగా ప్రతివారం వినియోగించే మొత్తాన్ని తగ్గిస్తూ ఉండండి.
d. మీరు పొగాకు మానివేయడానికి వెంటనే సహాయపడే స్నేహితులతో మాట్లాడుతూ ఉండండి
e. పొగాకు వాడకం సాధారణంగా ఉండే ప్రదేశాలు మరియు స్నేహితులను నిరోధించండి
f. పొగత్రాగని కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో మాట్లాడండి మరియు మీరు పొగాకు త్రాగకుండా వారు సహాయపడతారు.

మద్యపానం తగ్గించడానికి సహాయపడే చిట్కాలు:

- మీరు కలిసిన వ్యక్తులు ఎవరైనా మీకు ఆల్కహాలును అందిస్తే నేను మందులను తీసుకుంటున్నాను లేదా నా ఆరోగ్యం బాలేదు, నేను ఇంటికి డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళాలి మరియు నేను డ్రైవ్ చేయాలి కాబట్టి నాకు తాగడం ఇష్టం ఉండదు, డాక్టరు నన్ను మద్యపానం చేయవద్దని తెలిపారు వంటి సమాధానాలను అందించే నైపుణ్యాన్ని అలవరుచుకోండి
- మీకు కొంత ఆల్కహాలును తీసుకోవాలని అనిపిస్తే, నడవడం, మద్యపానం చేయని స్నేహితుని వద్దకు వెళ్ళడం, తోటపనిచేయడం, మీరు వాయిదా వేస్తున్నటు వంటి పూర్తిగా వైవిధ్యమైన పనిని చేయండి.
- సాధారణంగా మద్యపానం చేసే ప్రదేశాల వద్దకు వెళ్ళకండి, తద్వారా ఏవిధమైన మద్యాన్ని సేవించాలనే ప్రలోభానికి గురికారు, ప్రలోభానికి గురికాకుండా ఎల్లవేళలా ఉండడం కష్టం కాబట్టి అలాంటి ప్రదేశాలకు వెళ్ళకుండా ఉండేట్టు చూసుకోండి.
- మీ ఇంటిలో ఉన్న మద్యాన్ని తొలగించండి.

మీ లక్ష్యాలను సాధించడానికి మీ ప్రణాళిక అమలుకు ఇవాళ మనం కొన్ని చిట్కాలను మరియు మార్గాలను చూశాము

మన దగ్గర ఒక హ్యాండవుట్ ఉంది, తరువాతి సమావేశం కోసం వేరొక లక్ష్యాన్ని ఏర్పరచుదాం

ఆచరణ ప్రణాళికను కర్తలు వ్రాసేట్టు నిర్ధారించండి. రిసోర్సస్ మాన్యువల్ యొక్క మీటింగ్ షీట్ పేజీ 30 లో ప్రతి వ్యక్తి లక్ష్యాన్ని వ్రాయడాన్ని గుర్తుపెట్టుకోండి.

సమావేశం 14: కొలమానం అభ్యాసం

పర్యావలోకనం

అంశాలు

- కొలమానం మరియు నమోదు ప్రక్రియ కోసం శిక్షణ
  - రక్తపోటు మరియు గుండెవేగం
  - బరువు

ఉద్దేశ్యాలు

ఈ సమావేశం యొక్క చివరికి మీరు తెలుసుకుంటారు:

- రక్తపోటు అనగా ఏమిటి మరియు దీనిని ఖచ్చితంగా ఎలా కొలమానం చేయాలనేది తెలుసుకోవడం
- బరువును ఖచ్చితంగా ఎలా కొలవాలో తెలుసుకోవడం

14.1 రక్తపోటు, గుండె వేగం మరియు బరువు సేకరింపుకోసం శిక్షణ

శిక్షణా సూచనలు మరియు సమీక్ష కోసం పేజీలు 24 - 28 వరకు చూడండి

సమావేశం 15: అంతిమ సమావేశం - అన్నింటిని ఒకచోట ఉంచడం

పర్యావలోకనం

అంశాలు

- గత సమావేశాలలో ప్రతిదానిలో సందేశాలను సమీక్షించడం
- లక్ష్య ఏర్పాటు మరియు ఆచరణ యొక్క సమీక్ష
- అధిక రక్తపోటు స్వీయ-నియంత్రణను మెరుగుపరచుకోవడానికి ప్రధాన సందేశాలు
- ఎలా కొనసాగించాలి, అంతిమ సమావేశాన్ని ముగించడం

ఉద్దేశ్యాలు

ఈ సమావేశం యొక్క చివరికి మీరు తెలుసుకుంటారు:

- గ్రూప్ యొక్క ప్రధాన సందేశాలను సమీక్షించారు
- స్వీయ-నియంత్రణ లక్ష్యాలను సాధించడానికి గల అడ్డంకులు మరియు వాటిని అధిగమించడం గురించి గ్రూప్‌లో చర్చ.
- గ్రూప్ సమావేశాల తరువాత, తరువాతి దానికి వెళ్ళడానికి మరియు సాముదాయంలో జీవనశైలి ఎంపికలను మెరుగుపరిచే పనిని కొనసాగించడానికి ప్రధాన చర్చ

15.1 **సమావేశం ఆరంభం**

ప్రతి సమావేశం ఆరంభం వద్ద కర్తలు వారి రక్తపోటును కొలమానం చేయించుకుంటారు మరియు బరువును కొలుచుకుంటారు.

ఈ కొలమానాలను అన్నింటినీ మీరు **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో** సాధ్యమైతే ప్రతి అభ్యర్థి యొక్క ఐడి నంబర్ తో నమోదుచేయాలి (సమావేశానికి హాజరవ్వడానికి అంగీకరించిన అభ్యర్థుల యొక్క పేర్లు మరియు నంబర్ల రిజిస్టర్ మీ వద్ద ఉంటుంది)

అభ్యర్థులు కాని కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు వారి బిపిని పరీక్షించుకోవాలని అనుకుంటే, వారిని సమావేశం అయ్యేంత వరకు దయచేసి ఎదురు చూడమని అడగండి మరియు దాని తరువాత మీరు వారి బిపిని కొలవవచ్చు మరియు వారికి రాసి ఇవ్వవచ్చు, సమావేశం యొక్క మొదటి భాగంలో వారి బిపిని పరీక్షించవద్దు, ఎందుకంటే దీనివలన అభ్యర్థులను పరీక్షించడంలో జాప్యం కావచ్చు.

అభ్యర్థుల యొక్క బిపిని కొలిచిన తర్వాత వారిని మీరు ఈ క్రింది ప్రశ్నలను అడగండి:

1. గత 2 వారాలలో మీ బిపి మందును మీరు తీసుకున్నారా (లేదా మర్చిపోయారా) ? **(అవును/కాదు లేదా** ఒకవేళ మందును తీసుకోకపోతే వర్తించదు ఉంచండి)
2. గత 2 వారాలలో మీ బిపి గురించి హెచ్‌సిపిను మీరు సందర్శించారా? **(అవును/కాదు)**

వారి సమాధానాలను సంబంధిత బాక్సులలో **హాజరు మరియు బిపి/పాటించే పరిశీలనా పత్రంలో నమోదుచేయండి**

నమోదుకాబడిన కర్తలందరి బిపి కొలిచిన తరువాత (30 నిమిషాల కన్నా ఎక్కువ సమయం పట్టకూడదు), సమావేశం ఆరంభించండి

ఏవిధంగా సమావేశాలను నిర్వహించాలనే దానిని గ్రూప్ సభ్యులకు గుర్తుచేయండి, మొదటి సమావేశం సమయంలో ఏర్పరచబడిన మరియు అంగీకరించిన గ్రూప్ నియమాలను పరిశీలించండి. నిర్వహించవలసిన గోప్యత మరియు గోప్యనీయత గురించి కమ్యూనిటీలోని సభ్యులందరికీ గుర్తుచేయండి మరియు ఒకవేళ వారు సమావేశానికి హాజరయితే సమావేశంలో చర్చించబడిన వ్యక్తిగత సమస్యలు మరియు చర్చించబడిన సమాచారం సమావేశం యొక్క వెలుపల మరియు కుటుంబం యొక్క ఇతర సభ్యులు మరియు లేదా కమ్యూనిటీతో చర్చించకూడదనే దానిని ఆశించబడుతుంది.

15.2 **లక్ష్యాల సమీక్ష**

లక్ష్యాల సమీక్ష, సమస్యల గురించి చర్చించడం మరియు సమస్యా పరిష్కారం

గ్రూప్ సభ్యుల స్వీయ-నియంత్రణ లక్ష్యాల సహకారం మీద అభిప్రాయాన్ని అందివ్వడానికి క్రింది సమస్య పరిష్కారం ప్రక్రియను ఉపయోగించవచ్చు.

1. గత సమావేశం తరువాత నుండి సభ్యులు స్వీయ-నిర్వహణతో వారు ఎలా చేశారనే అడగడం ద్వారా మీరు ఆరంభించవచ్చు.
    - ప్రతి సభ్యుడిని వారికి అవకాశం వచ్చినప్పుడు అడగండి.
    - ఎవరైనా ఇబ్బందులను ఎదుర్కొన్నారా మరియు వారి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా సవరించారా లేదా అనేది పేర్కొనండి.
2. ఒకవేళ ఎవరైనా వారు లక్ష్యాన్ని సాధించలేకపోతే, సమస్య ఏమిట ని మరియు ఏదైనా వైవిధ్యంగా గ్రూప్ సభ్యుడు చేసి ఉంటే ఏమయి ఉండేదని మీరు అడగండి.
3. ఇదే విధమైన సమస్యను గ్రూప్ లో ఎవరన్నా కలిగి ఉన్నారా అనేదానిని తెలపడానికి గ్రూప్ ని చెయ్యెత్తి చూపించమని మీరు అడగవచ్చు.
4. సంభావ్య పరిష్కారాల గురించి మాట్లాడమని గ్రూప్ ని కోరబడుతుంది . ఈ సూచనలను వ్యాఖ్య లేదా చర్చ లేకుండా ఇవ్వవచ్చు. మీరు సూచనను అందివ్వచ్చు, కానీ గ్రూప్‌లో పాల్గొనేవరకూ మాత్రం మీరు అందివ్వకూడదు.
5. ఆందోళనను కలిగి ఉన్న గ్రూప్ సభ్యునిని సూచించిన వ్యూహాలను ఏవైనా వారు ఉపయోగించగలిగారా లేదా అని అడగవచ్చు, మరియు ఒకవేళ అలా చేయగలిగితే దేనిని ఉపయోగించారు. గ్రూప్ సభ్యుని వారి ఆచరణ ప్రణాళిక పత్రం మీద సహాయకరమైన సూచన యొక్క గమనికను వ్రాయమని ప్రోత్సహించవచ్చు. ఏ సూచనా పనిచేసేట్టుగా అనిపించకపోతే, ఈ సమయంలో సమస్యను పరిష్కరించడం కుదరదని మీరు ఒప్పుకోవలసి రావచ్చు. (ఈ ప్రక్రియ కేవలం 3-5 నిమిషాలు పట్టవచ్చు)

15.3 **ప్రధాన సందేశాలు**

ఇది అంతిమ సమావేశం కాబట్టి, గత 3 నెలలుగా మనం సేకరించిన సమాచారాన్ని సమీక్షిస్తాము మరియు మనం కలిగి ఉండే అవకాశమున్న ఏవైనా ఆలోచనలకు, మన అధిక రక్తపోటును నియంత్రించడానికి ఇప్పుడు మనం ఎలా ఆలోచిస్తున్నాము, గ్రూప్ సమావేశాల నుండి మనం ఏమి నేర్చుకున్నాము, ఏవైనా మిగిలిఉన్న ప్రశ్నలకు సమాధానాన్ని చర్చించడానికి చాలా వరకూ సమయాన్ని వెచ్చిస్తాము.

- గొట్టంలో వంపు ఉంటే లేదా నీటి ప్రవాహాన్ని ఏదైనా అడ్డుకుంటే ఏమవుతుందో ఊహించుకోండి.
- అవరోధం వెనకాల ఒత్తిడి పెరిగిపోతుంది మరియు నీరు రావడానికి పంపును గట్టిగా తిప్పవలసి వస్తుంది.

- అధిక రక్తపోటులో ఇది జరగవచ్చు మరియు మన శరీరం చుట్టూ మన రక్తం సరఫరా చేయడానికి మరింత శక్తి అవసరం కావచ్చు

- కొన్నిసార్లు, మన బిపి 140/90మిమీ హెచ్‌జి కన్నా ఎక్కువ కావచ్చు, దీనిని అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అని పిలుస్తారు
- దీనికి గల కారణాలను మనం ఈరోజు చర్చించుకుందాం
- మీ డాక్టరు మీ బిపిని పరీక్షించినప్పుడు కొన్నిసార్లు కాస్త ఎక్కువగా ఉండవచ్చు (సమయానికి ఉండాలని మీరు డాక్టరు వద్దకు పరిగెత్తుకు వెళ్ళి ఉండవచ్చు)
  - మీకు అధిక బిపి ఉందని తెలిపే ముందు మీరు మీ బిపిని కొన్నిసార్లు పరీక్షింపచేయించుకోవాల్సిన అవసరం ఉంది

- రక్తపోటు అధికంగా ఉంటే మీకు తలనొప్పి, గుండెదడ, అలసట, మైకము లేదా అస్పష్టమైన చూపు మీకు కలుగవచ్చు, కానీ మీకు సాధారణంగా ఏ లక్షణాలు ఉండవు
- బిపిని పరీక్షించేదాకా వారి బిపి గురించి ఎవరికీ తెలీనందున ఇది నిశ్శబ్దంగా ప్రాణాలు తీసేదిగా ఉంది మరియు కొన్ని సందర్భాలలో మొదటిసారి పరీక్షించిన సమయంలోనే గుండెపోటు లేదా పక్షవాతంను వారు కలిగి ఉంటారు

- ఇది ఒక దీర్ఘకాలిక వ్యాధి – అనగా మీకు ఒకసారి మీకు అధిక రక్తపోటు వచ్చిందంటే, మీ జీవితంలో మిగిలిన కాలమంతా మీరు దీనిని కలిగి వుంటారు మరియు క్రమబద్ధంగా మందులను తీసుకోవలసి ఉంటుంది



- అధిక రక్తపోటు ప్రమాదకరమైనది ఎందుకంటే ఇది తీవ్రమైన ప్రమాదకర ఆరోగ్య సమస్యలు గుండెపోటు మరియు పక్షవాతం వంటివి కలిగించవచ్చు.
- గుండెకు సరఫరా చేస్తున్న ఒక ధమని మూసుకుపోవడం వలన, ఆ గుండె భాగం మృతి చెందడం వలన గుండెపోటు కలుగుతుంది.

- ధమనిలో అవరోధం లేదా ధమని దెబ్బతినడం/పగిలిపోవడం వలన మెదడు యొక్క రక్తసరఫరా ఆగిపోవడంతో పక్షవాతం వస్తుంది.
- అధిక రక్తపోటు మూత్రపిండాలకు కూడా హానిని కలిగిస్తుంది.

- అధిక రక్తపోటుకు ప్రమాద కారకాలు విభిన్నంగా ఉంటాయి.
- ఈ కారకాలలో కొన్నింటిని నియంత్రించలేకవచ్చు – వీటిలో మీ వయసు, మీ తల్లితండ్రులు అధిక రక్తపోటు లేదా గుండె వ్యాధిని కలిగి ఉండటం.
- కానీ, కొన్ని కారకాలను మార్చవచ్చు-వీటిలో
  - అధిక బరువు/ఊబకాయాన్ని కలిగి ఉండటం
  - అనారోగ్యకరమైన ఆహారం తినడం, ఉదా. అధికంగా వేపుళ్ళు లేదా నూనెతో కూడిన ఆహారాలు
  - విపరీతమైన ఉప్పు
  - మద్యం త్రాగడం
  - పొగత్రాగడం/పొగాకు నమలడం
  - తగినంతగా వ్యాయామం చేయకపోవడం

- శుభవార్త ఏమనగా అధిక రక్తపోటును నియంత్రించవచ్చు మరియు గుండెపోటులు మరియు పక్షవాతాన్ని నిరోధించవచ్చు.
- ఆరోగ్యకరమైన ఆహారంను తినడం ద్వారా మీరు దీనిని చేయవచ్చు, అనగా
  - తక్కువ కొవ్వు మరియు చక్కెర ఉన్న ఆహారాలను తినడం
  - మీరు ఉపయోగించే ఉప్పును తగ్గించడం
  - తాజాగా ఉన్న పళ్ళు మరియు కూరగాయలను ముఖ్యంగా ఆకుపచ్చని ఆకు కూరగాయలను ఎక్కువగా తినడం
- ఏ రూపంలోనైనా పొగాకు మరియు మద్యం వాడకాన్ని ఆపివేయడం

- శారీరక వ్యాయామాన్ని పెంచడం
- మీకు అధిక రక్తపోటు ఉంటే, మీరు మానకుండా మీ మందులను తీసుకోవడం ద్వారా దీనిని మీరు చేయవచ్చు
- క్రమబద్ధంగా మీ బిపిని కొలమానం చేయించుకోవడం

- మీ బిపిని తెలుసుకోవడం ముఖ్యం - మీరు బిపిని
- 104 మొబైల్, ఉపకేంద్రం,
- పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఎన్‌సిడి పర్యవేక్షణ క్లినిక్ రోజున
- మీ డాక్టరు క్లినిక్ వద్ద పరీక్షింపచేయించుకోవచ్చు లేదా
- మీ ఇంటివద్ద మెషీన్ ఉంటే, మీ బిపిని మీరే పరీక్షించుకోవడం నేర్చుకోవచ్చు

- వేర్వేరు ప్రదేశాల వద్ద మందులు లభ్యమవుతాయి
- 104 సేవ (స్థిరమైన రోజున) లేదా పిహెచ్‌సి నుండి మీరు మందులను ఉచితంగా పొందవచ్చు
- 30 రోజుల కొరకు 104 సర్వీస్‌లో లభ్యమవుతాయి
- జన్ ఔషధీ నుండి తక్కువ ఖరీదుతో లేదా మీ సమీప మందుల షాపు నుండి మీరు వీటిని కొనవచ్చు
- మీ తరువాతి అపాయింట్మెంట్ వరకు మీ వద్ద మందులు ఉండేటట్టుగా మీరు చూసుకోండి
- **ఆషా ఈ సమయంలో 104 నిర్దేశాన్ని లేదా స్థానిక ఔషధ ప్రాప్యతకు సమయాన్ని ఈ కమ్యూనిటీకి అందిస్తుంది.**



- 104 సర్వీస్ పిహెచ్‌సి మరియు జన్ ఔషధి నుండి మీరు పొందే మందులు జనరిక్ మందులుగా ఉంటాయి.
- అనగా ఏ ఫ్యాన్సీ చిత్రాలు లేకుండా మందులను డబ్బాలో ప్యాకే చేయబడుతుంది.
- దీనిలో అదే మందు ఉంటుంది
- ఈ మందు చాలా ప్రభావవంతంగా మరియు మంచి నాణ్యతతో ఉంటుంది.
- పిహెచ్‌సి ద్వారా కమ్యూనిటీలోని వ్యక్తుల కొరకు మందులు కొనుగోలు చేయబడతాయి.
- జన్ ఔషధిలో కొన్ని మందులు బాగా చవకగా ఉంటాయి



- **ఆరోగ్యంగా ఉండడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యమైనది**
- **పనికి అదనంగా ఈ శారీరక శ్రమ ఉంటుంది**
- **అస్థిపంజర కండరాలు చేసే ఏదైనా కదలికకు శక్తి అవసరం అవుతుంది**
- **మీ గుండె రక్తసరఫరా చేసే విధంగా మీరు చురుకుగా ఉండవలసి ఉంటుంది**
- **మధ్యస్థమైన మరియు తీవ్రమైన శ్రమ మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోవడానికి పరిశీలిద్దాం**
- **ప్రతి ఒక్కరూ నించోండి మరియు మధ్యస్థమైన మరియు తీవ్రమైన వ్యాయామం మధ్య వ్యత్యాసాన్ని మరొక్కసారి సమీక్షించండి**



- మనం చేయగలిగిన వ్యాయామం యొక్క విభిన్న తీవ్రతల గురించి మనకు ఇప్పుడు తెలుసు
- మనం కష్టపడితే మనం కొన్ని నిమిషాలు చేయవచ్చు
- మనం కష్టపడి శ్రమపడకపోతే దీని గురించి మనం ఎక్కువ కాలం పనిచేయవలసి ఉంటుంది
- **మధ్యస్థమైన వ్యాయామం**
  - మన గుండె వేగంగా కొట్టుకునేటట్టు చేయండి మరియు కాస్త బరువుగా గాలి పీల్చండి, కానీ ఇంకనూ సాధారణంగా మాట్లాడగలుగుతారు

  - 30 నిమిషాలు ప్రతిరోజూ వేగంగా నడవండి, శుభ్రం చేయండి, మెట్లను ఎక్కండి, <10 కి.గ్రా. తేలికపాటి బరువులను ఎత్తండి, తోటపని చేయండి

- **తీవ్రమైన వ్యాయామం**
